# ఆధార్ కేంద్రాలు లేక
# విద్యార్థుల ఇబ్బందులు..

- ఆధార్‌లో మార్పులకు తప్పని తిప్పలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

AADHAAR

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవాలన్నా, బ్యాంకులలో ఖాతాలు తెరవాలన్నా, పాఠశాలల్లో విద్యార్థులు చేరాలన్నా ఆధార్ కార్డు తప్పని సరి. ఆధార్‌లో పేరు మార్పు, పుట్టిన తేదీల మార్పు, చిరునామాలు ఫొటో, బయోమెట్రిక్ వంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పుడు అవకాశం

మిగతా 2లో



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com


కర్నూలు | నంద్యాల

మంగళవారం | 29 అక్టోబరు 2024 | పేజీలు 8


## ఇసుక ధర టన్నుకు
# రూ.88లు తగ్గింపు

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఇసుకకు సీనరేజీ ఫీజు, డీఎంఎఫ్, మెరిట్ కింద మెట్రిక్ టన్నుకు రూ.88లు ఉండగా ప్రస్తుతం ప్రభుత్వం ఆ ఫీజులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించకుండా అంతరాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నదీ పరివాహక గ్రామాల ప్రజలు పంచాయతీ సెక్రటరీల అనుమతిలో స్వంత పనులు, గ్రామ అవసరాలు, కమ్యూనిటీ పనుల కోసం యంత్రాలు లేకుండా ఎద్దులబండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రత్యేకమైన యాప్ కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. రీచ్‌లు, డిసిల్టేషన్ పాయింట్ల వద్దకు అనుమతించిన ఇసుకను రవాణా చేసే వాహనాలకు ఉచిత ఇసుక రవాణా వాహనం అనే బ్యానర్ ఉండటంతోపాటు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ లేదా డ్రైవర్ల

మిగతా 2లో

- దుకాణాల అనుమతులకు మామూళ్లు..
- ఆయా శాఖల అధికారుల చేతివాటం
- డైలామాలో వ్యాపారులు..

ఆకాశమే హద్దుగా తారాజువ్వలు ఎగిసి పడే దీపావళి సంబరాలకు సమయం ఆసన్నం అయ్యింది.. మరో రెండు రోజుల్లో బాణసంచాల వ్యాపారం జోరు అందుకుంటున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారని తెలుస్తుంది.. దుకాణాలకు అనుమతుల పేరిట మామూళ్లకు తెరలేపుకున్నారనే సమాచారం అందుతోంది..


**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** దీపావళి పండగ సందర్భంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసేకునే వ్యాపారులు ముందుగా డిప్యూటీ కలెక్టర్ ద్వారా లైసెన్స్ అనుమతులు పొందుటకై చేసిన దరఖాస్తును మండల రెవిన్యూ, అగ్నిమాపక శాఖ , పోలీస్ అధికారులకు పంపడం జరుగుతుంది.. అక్కడ వారిపై ఎలాంటి కేసులు లేనట్టుగా పై అధికారులకు నివేదిక పంపాలి ఆ తర్వాతనే డిప్యూటీ కలెక్టర్ ద్వారా అనుమతులు లభిస్తాయి.. అక్కడ ఆపని జరగాలంటే ఇక్కడ ఓరేటు అందించాలని తెలపడంతో వ్యాపారులు నోర్లు ఎల్లబెడుతున్నారు.. అంతేకాక మున్సిపల్ అధికారులు వారి పరిధిలో ఉన్న తాత్కాలిక వ్యాపార అనుమతులు అందించడానికి వేల రూపాయలు ఆమ్యామ్యా చెల్లించాలనే షరతులు పెట్టడంతో వ్యాపారాలు అధికంగా దుకాణాలేర్పాటు అవుతున్న నేపద్యంలో ఎవరికి ఎంత వ్యాపారాలు జరుగుతాయి.. ఎంత వరకు మామూళ్లు ముట్టజెప్పాలనే సముచ్చయంలో పడ్డారు.. ఇక పోలీస్ అధికారులు మాత్రం ఎన్‌ఓసి ఇవ్వడానికి వారి అభ్యర్థనను స్వీకరించారు.. వారి అభ్యర్థన మేరకు విచారణ జరిపి

మిగతా 2లో

# "దీపావళి" తుష్..తూచ్



## అభివృద్ధి కోసం ఆదోనిని
# నాలుగు మండలాలుగా చేయండి



సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే పార్థసారథి విజ్ఞప్తి
- పొరుగున ఉన్న ఒక్కో నియోజకవర్గానికి రూ.10 నుంచి రూ.20 కోట్లు ఎన్ఆర్జీఎస్ నిధులు వచ్చాయి
- ఆదోనికి ఒకటే మండలం కావడంవల్ల కేవలం రూ. 2కోట్లు రావడం పట్ల ఆందోళన
- పరిపాలన సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవల కోసం కొత్త మండలాలు ఏర్పాటుకు ఎమ్మెల్యే వినతి

## శిథిలావస్థకు చేరుకున్న
# మార్లమడికి ప్రభుత్వ పాఠశాల

- పెచ్చులూడి పడుతున్న తరగతి గదులు
- భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు
- కొత్తగా పాఠశాలను నిర్మించాలని గ్రామస్తుల విన్నపం




## శ్రీశైల డ్యామ్‌కు
# తగ్గుతున్న వరద ప్రవాహం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైల జలాశయానికి వరద వరద ప్రవాహం పూర్తిగా తగ్గుముఖం పడుతోంది. జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా శ్రీశైలం జలాశయానికి 30,577 క్యూసెక్కుల

మిగతా 2లో

- ఇన్ ఫ్లో 30,577 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 67,479 క్యూసెక్కులు
- డ్యామ్ నీటిమట్టం 883.90 అడుగులు



# "దీపావళి" తుష్ ..తూచ్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ఓసి అందిస్తాం అని తెలిపారు దీంతో వ్యాపారులు అక్కడ ఒక్కటే ఊపిరి పీల్చుకున్నారనేది సమాచారం..

**పెరగనున్న దుకాణాలు.. :** ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలో దీపావళి సందర్భంగా ఏర్పాటు అయ్యే బాణసంచా దుకాణాలు ఏటా కు పెరుగుతూ వస్తున్నాయి.. కేవలం ఆరు దుకాణాలు నెలకొల్పుకునే వ్యాపారులు పోటీ పడి గతేడాది 11 దుకాణాలకు చేరుకున్నారు.. ఈ ఏడాది 18 దుకానాలకు అనుమతులు కోరినట్లు తెలస్తుంది.. దీంతో దీపావళి వ్యాపారులకు తుష్ మని.. అధికారుల మామూళ్లతో తూచ్ మంటుంది..

# ఇసుక ధర టన్నుకు రూ.88లు తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)

మొబైలలో జీపీఎస్ ఎనేబుల్ నోటిఫికేషన్ ఉండాలన్నారు. బోర్లు, బ్రిడ్జిల వద్ద ఇసుక తవ్వకాలు జరుగకుండా వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరగందని, ఇసుక ట్రాన్స్‌పోర్టేషన్ పటిష్టంగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక లభ్యత ఉన్న ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, గనుల శాఖ డీడీ రవిచంద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరావు, డీపీవో భాస్కర్, డీటీసీ శాంతకుమారి, గ్రౌండ్‌వాటర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైల డ్యామ్‌కు తగ్గుతున్న వరద ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)

వరద నీరు వచ్చి చేరుతోంది.జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎం సీలు కాగా ప్రస్తుతం సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 883.90 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 209.1579 టీఎంసీలుగా నమోదైంది.కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 67,479 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేస్తున్నారు.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కు 1,510 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 800 క్యూసెక్కులు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 27 వేల క్యూసెక్కులు,24 గంటల కాలంలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 30,828 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 36,570 క్యూసెక్కుల నీటిని వినియోగించారు.రెండు జల విద్యుత్ కేంద్రాల్లో 31.994 మిలియన్ యూనిట్ల విద్యుత్ని ఉత్పత్తి చేశారు.

## శిథిలావస్థకు చేరుకున్న మార్లమడికి ప్రభుత్వ పాఠశాల


శిథిలావస్థకు చేరుకున్న మార్లమడికి ప్రభుత్వ పాఠశాల ఇదే

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలం మార్లమడికి గ్రామంలో ప్రభుత్వ ప్రాథవి కోన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. కింద,పైభాగంలో తరగతులను నిర్వహిస్తున్నారు. పాఠశాలలో 141 మంది విధ్యార్థులు విద్యాను అభ్యాసిస్తున్నారు.పాఠశాల భవనం పురాతనది కావడంతో వర్షం వస్తే కారుతుంది.పై కప్పు పెచ్చులుడి పడుతుంది.అలాంటి గదుల్లోనే విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు.బోధించే సమయంలో విద్యార్థులకు ఎదైనా ప్రమాదం సంభవిస్తే ఎవ్వరు బాధ్యులని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్మిస్తున్నారు.పాఠశాల భవన దుస్థితిని చూసి ఆ గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి మండల తహశీల్దార్‌ను కలిసి మా గ్రామ పాఠశాలను కొత్తగా నిర్మించాలని విన్నమించారు.విద్యార్థులకు ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కోవాలని కోరారు.

# విద్యార్థులు చెప్పిందే ఎన్ఎంసీకి నివేదించాం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చెప్పిందే ఎన్ఎంసీకి నివేదించాలని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కె.చిట్టినరసమ్మ అన్నారు. కళాశాలలో ర్యాగింగ్‌పై కథనాలు రావడంతో నేషనల్ మెడికల్ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొని రాతపూర్వకంగా అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందన్నారు. సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉందని తెలిపారు. తమ విచారణలో క్లాసులకు షూట్ వేసుకొని వెళ్లాలని, నీట్‌గా షేవ్‌చేసుకొని వెళ్లాలని, స్టడీ పర్పస్ కోసం స్టడీ యాప్‌లను సూచించారని, ఎక్కడా కూడా బలవంతం చేయలేదని కేవలం సూచనలు మాత్రమే చేశబూరని విద్యార్థులు తెలిపారని చెప్పారు. ఇదే విషయాన్ని ప్రొఫెసర్ల కమిటీ ముందు, డీఎల్ఎస్ఏ జడ్జి వద్ద కూడా చెప్పారని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# యాగంటి ఆలయంలో వేలాలు పూర్తి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** యాగంటి ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారం నాడు టెంకాయలు అమ్ముకొనే హక్కుకు జరిగిన వేలంలో యాగంటిపల్లె గ్రామానికి చెందిన రామ్‌నాథ్ రెడ్డి 13లక్షల రూపాయలకు వేలం దక్కించుకున్నారు. కొబ్బెరి చిప్పలు ప్రోగు చేసుకొనే హక్కు కొరకు జరిగిన వేలంలో పాతపాడుకు చెందిన కె. సుబ్బరాయుడు 1,50,000వేల రూపాయలకు వేలం దక్కించుకోగా తలనీలాలు ప్రొగుచేసుకునే హక్కు కొరకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేయబడింది. ఈ కార్యక్రమంలో ఈ.ఒ చంద్రుడు, తనిఖీ అధికారి హరిచంద్రా రెడ్డి, బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలు లేక విద్యార్థుల ఇబ్బందులు..

(మొదటి పేజీ తరువాయి)

కల్పించింది. అయితే ఇటువంటి మార్పులు చేయాలంటే పాముల పాడు మండలంలో పరిధిలో సచివాలయాల్లోని చిలిమిళ్ళ, ఇస్కాల మిట్టకందలలో మూడు ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. ఈ ఆధార్ కేంద్రాలలో మూడు నెలల నుంచి ప్రింటర్లు బయోమెట్రిక్ ఐరిస్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పాడయ్యాయి. వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడానికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండల కేంద్రంలో ఒక్క ఆధార్ సెంటర్ కూడా పని చేయని పరిస్థితి దీంతో ప్రజలు ఆధార్ అప్డేట్ చేసుకోవాలంటే ఆత్మకూరు వెళ్లి చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఇప్పుడు విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్-వన్ స్టూడెంట్ నినాదంలో భాగంగా కేంద్ర విద్యాశాఖ అపార్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టింది. కేజీ నుంచి పీజీ వరకు చదివే ప్రతి విద్యార్థికి గుర్తింపు సంఖ్యను కేటాయించనుంది. ఒక విద్యార్థికి వచ్చిన గుర్తింపు సంఖ్య, మరో విద్యార్థికి రాదు. ప్రస్తుతం ఆధార్ కార్డులకు కూడా ఇదే తరహాలోనే ఉన్నాయి. దేశంలో ఒక వ్యక్తికి ఉన్న ఆధార్ నెంబర్ మరొ వ్యక్తికి ఉండదు. సరిగ్గా ఇదే తరహాలో విద్యార్థులకు కూడా గుర్తింపు సంఖ్యను కేటాయించనున్నారు. దీని కోసం పాఠశాల, కాలేజీల ప్రథమ ఉపాధ్యాయులు తల్లిదం డ్రులకు విద్యార్థుల పేర్ల సవరణ, డేట్ అఫ్ బర్త్, ఫోటో, వేలిముద్రల అప్డేట్‌లు తప్పనిసరిగా ఉండాలి మండలంలో ఆధార్ సెంటర్ పనిచేయకపోవడంతో ఆత్మకూరు ప్రాంతానికి వెళ్లిచేయించుకుందాం అంటే అక్కడ కూడా విద్యార్థులతో కేంద్రాలు కిటకిటలాడుతున్నాయని వారు కూడా రోజులో కేవలం 10 నుండి 15 మందికి మాత్రమే చేయ గలుగుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.


విద్యార్థి తండ్రి దేవిడ్ రాజు

**దేవిడ్ రాజు :** పాములపాడు మా పిల్లలు 8వ తరగతి 9వ తరగతి చదువుతున్నారు. ఆత్మకూరు ఆధార్ కేంద్రానికి మూడు రోజులు వెళ్లి వచ్చాను విద్యార్థులు కిటకిటలాడుతున్నారు. అధికారులు స్పం దించి పాములపాడులో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి.


**ఎంపీడీవో వివరణ :** చంద్రశేఖర్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళాము త్వరలోనే ఆధార్ సెంటర్‌లు ప్రారంభిస్తాం.

# అభివృద్ధి కోసం ఆదోనిని నాలుగు మండలాలుగా చేయండి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అదేవిధంగా పరిపాలన సౌలభ్యం కోసం.. ప్రస్తుతం ఒకే ఒక్క మండలం కలిగి ఉన్న ఆదోని నియోజకవర్గాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వినతి పత్రం అందజేసినట్లు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. సచివాలయంలోని సీఎంవో కార్యాలయంలో సోమవారం ఆయన సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు అందజేసిన వినతి పత్రంలోని సారాంశంపై ఎమ్మెల్యే పార్థసారథి 'సూర్య' మేజర్ న్యూస్ తో చరవాణిలో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. అనేక సమస్యలను, పలు విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఆదోని రూరల్ మండలం రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద మండలంగా నిలిచిందన్నారు. ఆదోని ఒకే ఒక్క మండలంతో కొనసాగుతుండటంతో తక్కువ మంది అధికార యంత్రాంగం, తక్కువ అధికార సిబ్బంది విధులను నిర్వహించడం వల్ల ప్రజలకు సరైన సేవలు అందించడంలో జాప్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా మండలాలు లేకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులు కూడా తక్కువగా మంజూరు కావడం వల్ల ఆదోని అభివృద్ధికి ఎంతో ఆటంకం ఏర్పడుతుందని తెలియజేశారు. సాధారణంగా ఒక నియోజకవర్గానికి జనాభా ప్రాతిపదికన ఎన్ఆర్జీఎస్ నిధులు వస్తాయి. అయితే ఈసారి కేంద్రం నుంచి వచ్చే ఎన్ఆర్జీఎస్ నిధులు ఒక్కో మండలానికి రూ. 2కోట్లుగా ఇచ్చారు. ఆ లెక్కన ఆదోని నియోజకవర్గానికి ఒకే ఒక్క మండలం ఉండటంతో ఈసారి కేవలం 2 కోట్లు రూపాయల మాత్రమే రావడం పట్ల ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. అదే పొరుగున ఉన్న ఒక్కో నియోజకవర్గానికి రూ. 10 కోట్ల నుంచి రూ.20 కోట్లు వరకు ఎన్ఆర్జీఎస్ నిధులు వచ్చినట్లు గుర్తు చేశారు. వెనుకబడ్డ ఆదోని ప్రాంతానికి మరిన్ని నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందాలంటే నాలుగు మండలాలుగా విభజించడమే సరైన మార్గమని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనికి సీఎం కూడా ఎంతో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. ఆదోని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, సాగునీరు, త్రాగునీరుతో పాటు మౌలిక వసతులు కూడా కల్పించేందుకు మరిన్ని ఎక్కువ నిధులు ఇచ్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు రూ. 25 కోట్ల ఎన్ఆర్జీఎస్ నిధులను ఆదోని మండలానికి కేటాయించాలని సీఎం చంద్రబాబును కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు.

# తాళం వేసిన ఇండ్లలో భారీ చోరీ


**22 తులాల బంగారు రూ.50వేలు నగదు ఎత్తుకెళ్లిన దొంగలు**



**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** నగరంలోని గుత్తి పెట్రోల్ బంకు వద్ద ఉన్న అరుణ నగర్ లో పట్టపగలే దొంగలు తాళం వేసిన రెండు ఇళ్లను పగలగొట్టి 20 తులాల బంగారు నగలను 50 వేల నగదును ఎత్తుకెళ్లిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే నగరంలో నివాసం ఉంటున్న యాపిల్ అయ్యా వెలుగు సిసి డోన్ లో పనిచేస్తున్నాడు.అతని భార్య అనురాధ వెల్దుర్తి డిఆర్డిఎలో ఏపీ ఎంగా పనిచేస్తుంది. ఇద్దరు సోమవారం ఇంటికి తాళం వేసి డ్యూటీ కి వెళ్లారు. సాయంత్రం ఉద్యోగం ముగించుకొని ఇంటికి వచ్చేసరికి దొంగలు పడ్డారని గుర్తించారు. ఈ విషయాన్ని స్థానిక నాలుగో పట్టణ పోలీసులకు సమాచారం చేరవేయగా పోలీసులు వచ్చి ఇంటి పరిసరాలను పరిశీలించి క్లూస్ టీం ను పిలిపించి వేలిముద్రలు తీసుకున్నారు. అనురాధకు సంబంధించిన బీరువాలో ఉన్న దాదాపు 22 తులాల బంగారు నగలను దొంగలు దోచుకెళ్లినట్లు తెలిసింది. అయితే ఇద్దరు భార్యాభర్తలు హడావుడిలో బీరువాకి తాళం వేసి తాళం చేతులు బీరువాకే పెట్టి వెళ్లడంతో దొంగలకు సులువుగా బంగారు నగలుదొరికాయి. అదేవిధంగా పక్కనే ఉన్న మరో టీచర్ మధుసూదన్ రావు ఇంట్లో కూడా తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న 50, 000 రూపాయలు నగదును దొంగలు దోచుకెళ్లారు. అనురాధ మరియు మధుసూదన్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరి సహకారం కావాలి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనంలో ప్లాస్టిక్ నిర్మూలిద్దాం , పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ హాజరయ్యారు. వారికి వ్యాపారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్‌ని నిర్మూలించాలని పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. అలాగే మొక్కలను నాటి వాటి రక్షణ బాధ్యత కూడా మనమే తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా వ్యాపారాలను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని హోటల్ యజమానులు, గోల్డ్‌షాపు యజమానులు, చికెన్ , మటన్ షాపు యజమానులు పాల్గొన్నారు.


బి.సి ఇందిరమ్మకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## విగ్రహాల దొంగలను అరెస్టు చేసిన

# అవుకు పోలీసులు

**అవుకు, మేజర్‌న్యూస్ :** దేవాలయాలలో దొంగతనం చేసే ముఠాను సోమవారంనాడు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెలితే పంచలోహ విగ్రహాలు అయిన శ్రీ విఘ్నేశ్వర విగ్రహం మరియు శ్రీ సుబ్రమణ్యేశ్వర విగ్రహం, దేవతా విగ్రహాలకు అలంకరించే వెండి, బంగారు వస్తువులు మరియు నగదు 5,00,000/- రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ముద్దాయిలు కొండపల్లి 1. కమలనాథ్ (21) వై.ఎస్.ఆర్‌నగర్, నంద్యాల 2. ఛాబోలి మంజుల (35) వై.ఎస్.ఆర్ నగర్, నంద్యాల మూడవ ముద్దాయి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరు చోరీ చేసిన స్థలాలు 1. అవుకు మండలం కునుకుంట్ల గ్రామ పొలిమేరలో ఉన్న పెద్దమ్మ గుడి వద్ద మరియు పూజారి ఇంట్లో 2. బేతంచెర్ల టౌన్ ఊరి బయట గల అయ్యప్ప స్వామి గుడి వద్ద 3. పాములపాడు మండలం, కృష్ణారావుపేట గ్రామంలో ఉన్న శివాలయం వద్ద, నంద్యాల జిల్లా ఎస్పీ మరియు డోన్ డి.ఎస్.పి ఉత్తర్వుల మేరకు బనగానపల్లె సి.ఐ, అవుకు ఎస్.ఐ మరియు వారి సిబ్బంది అందరూ కలిసి రాబడిన సమాచారం



విగ్రహాలు, బంగారు వెండి నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

మేరకు అవుకు స్టేషన్ నుండి బయలుదేరి కొలిమిగుండ్ల మండలం బెలుం గుహల దగ్గర కొండపల్లి కమల నాథ్, మైనర్ బాలుడును సోమవారం ఉదయం 10:15గంటలకు అరెస్ట్ చేసి వారిని విచారించగా దొంగతనంపై తెలిసిన స్థావరాలలో నేరం చేసినాము అని వొప్పుకొని దొంగ సొమ్ము నంద్యాలలో ఉన్న ఛాబొలి మంజుల వద్ద ఉన్నది అని చెప్పగా అక్కడికి వెళ్లి వారి ముగ్గురి వద్ద నుండి 30 తులాల వెండి, 0.7 తులాల బంగారు మరియు డబ్బులు 85,000/- 11 కేజీల సుబ్రమణ్యేశ్వర పంచలోహ విగ్రహం 26.405 కెజి విఘ్నేశ్వర పంచలోహ విగ్రహం మొత్తం విలువ 5,00,000/- మరియు రెండు పల్సర్ మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# శ్రీశైలం ఘాట్‌రోడ్లో రోడ్డు ప్రమాదం

**-ఒకే కుటుంబానికి చెందిన ఐదు మందికి తీవ్ర గాయాలు**



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైలం- దోర్నాల నల్లమల ఘాట్ రోడ్లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదు మంది తీవ్రంగా గాయపడ్డారు. 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు కాకినాడ జిల్లా పిఠాపురానికి చెందిన శివ గణేష్ కుటుంబం కారులో శ్రీశైల మల్లన్న దర్శనార్థం వస్తుండగా ఆంజనేయస్వామి టెంపుల్ సమీపంలోని మలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్ను ఢీకొన్నింది. ఈ ఘటనలో కారులోని 5 మంది తీవ్రంగా గాయపడినట్లు అందులో ఓ చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకొని వెంటనే 108 వాహనంలో శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని ఇతర ఉన్నత వైద్యశాలకు రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు.

## గోవులకు కత్తితో రక్తగాయాలు చేసిన

# వ్యక్తి అరెస్టు



గోవులను కత్తి తో గాయపరచిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన దృశ్యం

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** గతమూడు రోజుల క్రితం మండల కేంద్రమైన గోనెగండ్లలోని లక్ష్మిపేట, పెద్దమరివీడు రోడ్డు, కిందిగేరి లో దాదాపు 36 గోవులు, ఎద్దులు, బర్రెలను కత్తి పొడచి తీవ్రరక్తగాలు చేసిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు అందించిన సమాచారం మేరకు శుక్రవారం, శనివారం రెండు రోజులు గ్రామంలో రాత్రిపూట తిరుగుతూ ఆరుబైట కట్టివేసిన మూగజీవాలను కత్తి తో పొడిచి తీవ్రరక్తగాయాలు చేసినట్లు పశువులు యజమానులు ఫిర్యాదు ఇవ్వడంతో రెండు రోజుల పాటు గ్రామంలో విచారణ జరిపి గోనెగండ్ల గ్రామానికి చెందిన బండమీద మదీనా అనే వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు విచారణలో తెలియడంతో అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ గంగాధర్ తెలిపారు.



# అక్రమ మద్యం పట్టివేత

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని కృష్ణ నగర్ గ్రామంలో 15 క్వార్టర్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సురేష్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు సోమ నాయక్ అనే వ్యక్తి కృష్ణానగర్ గ్రామం నుండి మిట్ట కందాలకు వెళ్తుండగా మార్గం మధ్యలో ఆపి అతని తనిఖీ చేయగా 15 మద్యం బాటిల్లు అమ్మడానికి తీసుకు వెళుతున్నట్లు చెప్పగా అతన్ని అరెస్టు చేసి మద్యం బాటిళ్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవలకుంట్ల గ్రామం అమడాల గ్రామానికి చెందిన వివాహిత నీలవేణి (26) అనే మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు కొలిమిగుండ్ల మండలం హనుమంతు గుండం గ్రామానికి చెందిన నీలవేణి అనే మహిళను అమడాల గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తితో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 11 నెలల కూతురు సంతానం కాగా వీరి మధ్య కుటుంబ కలహాల కారణంతో మనస్పర్థలు ఏర్పడి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడడంతో గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే కోవెలకుంట్ల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోల్కోలేక మహిళ మృతి చెందినట్లు కోవెలకుంట్ల ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వీకర్‌సెక్షన్ కాలనీలో కార్డెన్‌సెర్చ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ జె.బాబుప్రసాద్ ఆధ్వర్యంలోసోమవారం తెల్లవారుజామున కర్నూలు 4వ పట్టణ సీఐ మధుసూధన్‌గౌడ ఆధ్వర్యంలో వీకర్‌సెక్షన్ కాలనీలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. 6మందిసీఐలు, 5మంది ఎస్ఐలు, 75మంది పోలీసులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రౌడీషీటర్లు, అనుమానితులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ధృవపత్రాలు లేని 15బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ



సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో సీఐలు మధుసూధన్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, నాగరాజరావు, పవన్‌కుమార్, పార్ధసారధిరెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైమ్ స్పాట్

# 9వేల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

**అవుకు, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ మరియు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల రాముడు ఆదేశాల మేరకు నంద్యాల డిటీఎఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ దాస్ వారి సిబ్బంది మరియు కోవెలకుంట్ల ఎస్.ఐ ప్రవీన్ వారి సిబ్బంది మరియు బనగానపల్లె ఎస్.ఐ కమలాకర్ వారి సిబ్బందితో కలిసి బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని పిక్కిల్లి పల్లె తాండా, కొండమనాయునిపల్లె, మారెమడుగు గ్రామాలలో విస్తృత దాడులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బనగానపల్లె ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వర్ధన దేవి మాట్లాడుతూ నంద్యాల, బనగానపల్లె, కోవెలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందితో కలిసి బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలో విస్తృత దాడులు నిర్వహించి 7బట్టీలలో ఉన్న 9వేల లీటర్ల బెల్లపు ఊటని ధ్వంసం చేసినట్లు తెలిపారు.

# 20 మద్యం బాటిళ్లు స్వాధీనం



అక్రమ మద్యంను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ మల్లికార్జునరెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన హుసేన్ అనే వ్యక్తి అక్రమంగా 20 మధ్యం బాటిళ్లను తీసుకెళ్తుండగా ముందస్తు సమాచారం మేరకు అరెస్టు చేసినట్లు ఎస్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. అతని వద్ద 20 మధ్యం బాటిళ్లు స్వాదీనం చేసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో అక్రమ మధ్యం అమ్మినా, ప్రోత్సహించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఇప్పటికే ఆయా గ్రామాలపై మధ్యం వ్యాపారాలకు సంబంధించి ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు.

# మద్యం విక్రేత అరెస్ట్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల వన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో మద్యం అమ్ముతున్న శ్రీనాథ్ గౌడ్ అనే వ్యక్తిని సీఐ సుధాకర్‌రెడ్డి అరెస్ట్ చేశారు. కర్నాటకకు చెందిన టెట్రా ప్యాకేట్లను శ్రీనాథ్ గౌడ్ అమ్ము తుండగా దాడి చేసి 31 మద్యం ప్యాకేట్లతోపాటు మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.



మద్యం విక్రేతను అరెస్ట్ చేసిన దృశ్యం

# వ్యక్తి మృతి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకంట్లలోని తాలూకా ఆఫీసు వద్ద అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు దొర్నిపాడు మండలం చాకరాజు వేముల గ్రామానికి చెందిన మంగళి రాజు (32)అనే వ్యక్తి అతిగా మధ్యం సేవించి కోవెలకుంట్ల నుండి సొంత గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో తాలూకా ఆఫీసు వద్ద ఆగాడు. అతిగా మధ్యం సేవించడం వల్ల స్పృహ తప్పిపోయి పడి ఉండడంతో గొంతు ఎండిపోయి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి తల్లి, తండ్రి చిన్నపుడే చనిపోవడంతో మృతుడు మధ్యానికి బానిసై త్రాగేవాడు. సోమవారం కోవెలకుంట్లకు వచ్చి అతిగా మధ్యం సేవించడం వల్ల చనిపోయినట్లు కోవెలకుంట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు.

# ఆకతాయికి 30 రోజులు జైలుశిక్ష



నంద్యాల సబ్ జైలుకు శ్యామ్‌ను తరలిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది సమీపంలోని ఎన్‌సీ ఫారం వ్యవసాయ కళాశాల వద్ద అల్లర్లకు పాల్పడిన శ్యామ్ అనే వ్యక్తికి 30 రోజుల జైలుశిక్ష విధించినట్లు మహానంది ఎస్ఐ రాంమోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు ఫారం గ్రామం వద్ద మద్యం సేవించి ఆదివారం రాత్రి 9గంటల సమయంలో ఆడవారితో అసభ్యకరంగా ప్రవర్తించాడని అలాగే బాలికల వసతి గృహాల వద్దకు వెళ్లి అక్కడ అల్లరికి పాల్పడడంతో కేసు నమోదు చేసి సోమవారం నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా 30 రోజుల జైలుశిక్ష విధించడం జరిగిందన్నారు. నంద్యాల సబ్ జైలుకు శ్యామ్‌ను తరలించడం జరిగిందన్నారు.

# రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటుకు కమిషనర్‌కు వినతి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని రేడియోస్టేషన సమీపంలోని వీకర్‌సెక్షన్ కాలనీ, శాంతినగర్‌లో గత 13ఏళ్లుగా రోడ్లు, మురికికాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబుకు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. కాలనీవాసులు జాఫర్‌బాష, శివకుమార్‌లు మాట్లాడుతూ గత 13ఏళ్లుగా కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నా. వర్షాకాలంలో బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో విషపురుగులు రోడ్లపై తిరుగుతున్నాయని, కాలువలు లేకపోవడంతో మురికినీరు


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రవహిస్తోందన్నారు. దీని వల్ల వీధుల్లో తిరగాలంటే చాలా ఇబ్బందిగా మారిందని వాపోయారు. గతంలో పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా అవుతుందని, దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్‌కు మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కమిషనర్ స్పందిస్తూ సంబంధితాధికారులతో మాట్లాడి మీ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామాచారి, విజయ భాస్కర్, ఇబ్రహీం పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన మంత్రి ఫరూక్


క్రీడాకారులను అభినందిస్తున్న ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పద్మావతినగర్‌లో ఉన్న ఇండోర్ స్టేడియంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫినిషింగ్ పోటీలలో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన కర్నూలు జిల్లా క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అభినందించారు. అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడలలో ఈ క్రీడాకారులు పాల్గొనబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుని హుండీ లెక్కింపు

# రూ. 20.18 లక్షల రాబడి

**పాణ్యం, మేజర్ న్యూస్:** ప్రముఖ శైవ క్షేత్రం, లక్షలాదిమంది భక్తుల ఆరాధ్య దైవం పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం నిర్వహించిన భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకల హుండీ లెక్కింపు వల్ల రూ 20 లక్షల 18 వేల 305 రూపాయలు నగదు గ్రా 2.300 మిల్లి గ్రాముల బంగారు 925 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో ఎం రామకృష్ణ తెలిపారు. ఈ లెక్కింపు నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, కృష్ణయ్య స్వామి, పోలీసులు రజాక్, బ్యాంక్ అధికారులు ఇంద్రశేన, రాముడు, అప్రైజర్ మాధవస్వామి నంద్యాల బాలాజీ సేవాసమితి అధ్యక్షురాలు సుభాషిని, మహిళ సభ్యురాల్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్లకు నంబర్లు వేయండి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో రెండవ విడుదల ఇచ్చిన జగనన్న కాలనీ ప్లాట్లకు నెంబర్లు వేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ షర్మిలారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 1338A2 గత సంవత్సరంలో ఇంటి స్థలాలు లేని పేదలకు స్థలాలు మంజూరు చేసి పట్టాలిచ్చారని కానీ ఆ ప్లాట్లకు నంబర్లు ఇంతవరకు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే అధికారులు స్పందించి నెంబర్లు వేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మహేష్ మాసూం భాష సలాం భాష భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ బలోపేతానికి కార్యకర్తలు సిద్ధం కావాలి

## అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధం కావాలని రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. సోమవారం ఆలూరు,ఆస్పరి మండలాల వైసీపీ నాయకులతో, కార్యకర్త లతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు వైసిపి పాలనలో జగనన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తే చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టారని వైసీపీ పాలనకు విరుద్ధంగా చంద్రబాబు పాలన ఉందని అన్నారు.వైఎస్ జగనన్న మేనిఫెస్టోలో చెప్పిన పథకాలే గాక చెప్పని పథకాలు ఎన్నో అమలు చేశారని కానీ చంద్రబాబు చెప్పిన ఆరు పథకాల్లో ఒకటి అమలు చేసి ఐదు చేయకుండా ఉన్నారని ఇప్పుడు రాష్ట్రం అప్పులలో ఉందని ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు.కావున వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టాలని అన్నారు.సమావేశంలో మండల కన్వీనర్ లు చిన్న ఈ రన్న,పెద్దయ్య,వీరేష్,వెంకటేష్, అరికెర వీరేష్,బాబు, వరుణ్,తిక్కన్న,రంగన్న,పెట్రోల్ బంక్ కిషోర్, రామాంజనేయులు, నాగరాజు, పాల్గొన్నారు.

# దేవాలయం నిర్మాణానికి విరాళం అందించిన విరుపాక్షి

**ఆలూరు ,మేజర్ న్యూస్..** హాలహర్వి మండలం శ్రీధర్ హాల్ గ్రామంలో ఈశ్వరప్ప దేవాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే బుసినె విరుపాక్షి 50,000 విరాళం అందజేశారు. హాలహర్విలోని శ్రీధర్ హాల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఈశ్వరప్ప దేవాలయం కొరకు ఈ విరాళం అందజేశారు. అనంతరం గ్రామ పెద్దలు శాలువ కప్పి పూలమాలతో సన్మానం చేశారు. హాలహర్వి వైస్ ఎంపీపీ నగేష్ నాయుడు, టి సాకీబండ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలకు

# మరమ్మతులు చేపట్టండి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని 52వార్డుల్లో అధిక వర్షాల వల్ల పాడైపోయిన సీసీరోడ్లు, మురికికాలువలకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లు, మురికికాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ఆయా వార్డుల్లో తిరిగి పాడైపోయిన రోడ్లను, మురికికాలువలను పరిశీలించారు.



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మరమ్మతుల కోసం నిధులు వెంటనే విడుదల చేసి వాటికి బాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బీసన్న, శ్రీనివాసరావు, నల్లన్న, కుమార, అన్వర్, రామాంజిగౌడ్, మల్లేష్, రామాంజనేయులు, సత్యం, ఖాజా, మున్నికుమార్, రాజా, ఆదిలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, లక్ష్మిదేవి, మాణిక్యం, శ్రీను పాల్గొన్నారు.

## మానవ శరీరానికి... మనస్సుకు నూతనోత్తేజాన్ని కలిగించేది

# ఆయుర్వేదం



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నేటి ఆధునిక జీవిత కాలంలో ఆరోగ్యంగా ఉండడానికి ఆయుర్వేద వైద్యం సహకరిస్తుందని ఆయుర్వేద వైద్యం సూచించే సాత్విక ఆహారం, క్రమబద్ధమైన జీవన విధానం, సత్ప్రవర్తన పాటించడం, నిద్ర, మానవ శరీరానికి, మనస్సుకు ఉత్తేజాన్ని పెంచుతుందని ఆయుష్ విభాగం ఆయుర్వేద వైద్యులు యశోధర తెలిపారు. సోమవారం 9వ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకుని రైతునగరం కేదారేశ్వరస్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో పాలక మండలి సహకారంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆయుర్వేదం ముఖ్యపాత్ర వహిస్తుందని గుర్తించి 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మానవాళి ఆరోగ్యానికి ఆయుర్వేదం అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ఈకార్యక్రమంలో దేవాలయ పాలక మండలి, ప్రభుత్వ ఆయుర్వేద సిబ్బంది, డాక్టర్ వెంకటకృష్ణలు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనపై

# ప్రత్యేక దృష్టి


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేది కార్యక్రమానికి 21ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారుల నుంచి కమిషనర్ ఫిర్యాదులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధితాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, ఆరోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి, సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్‌ఓ జునైద్, టీపీఆర్‌వో వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, డీపీవో ఉమేష్ పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో

# నిందితులు అరెస్ట్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** గత ఏడాది నంద్యాల తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని పొన్నాపురం కాలనీలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను సోమవారం నంద్యాల తాలూకా సీఐ అస్రార్ బాష నేతృత్వంలో ఎస్సై గంగయ్య యాదవ్ సిబ్బందితో దాడి చేసి అరెస్ట్ చేశారు. బండిఆత్మకూరు మండలం కడమలకాల్వకు చెందిన కిరణ్‌బాబు, నంద్యాల షాదిక్‌నగర్‌కు చెందిన హుసేన్ బాషలు గత ఏడాది పొన్నాపురం కాలనీలోని ఓ ఇంట్లో బంగారు, అరకేజి వెండి అభరణాలను దొంగిలించారు. నిందితులు నంద్యాల శివారులోని రైతునగరం హైవే వద్ద ఉన్నట్లు సమాచారం అందడంతో ఎస్సై గంగయ్య సిబ్బందితో కలసి దాడి చేసి నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు.

# స్కూల్ ఫీజుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా ఉండే కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో 50శాతం రాయితీ అందించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, ఫోటోగ్రాఫర్ అసోసియేషన గౌరవ అధ్యక్షుడు హుసేన్, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర కార్యదర్శి శివకుమార్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం రాయితీ కల్పిస్తున్నారన్నారు. మన జిల్లాలో కూడా ఇది అమలు చేయాలన్నారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ డీడీని


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సునిల్‌కుమార్, బ్రహ్మయ్య, శివశంకర్, ఎర్రమల, దామోదర్, సుందర్‌రాజు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవు

## – జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష


అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదోనిలో నీటి సరఫరాకు సంబంధించి వచ్చిన అర్జీ పరిష్కారంలో గడువు దాటడంపై కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో గడువు దాటకూడదని ఎన్నోసార్లు సమావేశాల్లో, వీడియోకాన్ఫరెన్స్‌లో చెప్పినప్పటికీ మళ్లీ గడువు దాటిన తర్వాత అర్జీ పరిష్కరించడం ఏంటి అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన సంబంధిత సెక్రటేరియల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో గడువు దాటితే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. లాగిన్‌లో అర్జీలను ఓపెన్ చేసి చూడని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ఏడు రోజులైనా ఓపెన్ చేసి చూడారి అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఎప్పటికప్పుడు లాగిన్ చెక్‌చేసుకుంటూ అర్జీలను పరిశీలిచాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎంఓ గ్రీవెన్స్‌కు సంబంధించి ఇంకా 28దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ బి.నవ్య, డీఆర్వో వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అల్‌మేవ నూతన కార్యవర్గం ఎన్నిక


రాష్ట్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలుసుకున్న అల్‌మేవ కార్యవర్గం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** రెండు రోజుల క్రితం నంద్యాల నేషనల్ పిజి కళాశాలలో అల్‌మేవ రాష్ట్రస్థాయి సదస్సులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అల్‌మేవ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా సయ్యద్ ఇమ్రాన్ బాష , ప్రధాన కార్యదర్శిగా అంజాద్ బాష, రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా అబులైస్, రాష్ట్ర కోశాధికారిగా సనావుల్లాను ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర, జిల్లా విభాగాల్లో పలువురిని ఎన్నుకున్నట్లు అల్‌మేవ నాయకులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సోమవారం రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మైనార్టీల అభ్యున్నతి కోసం అల్‌మేవ ఎల్లప్పుడు ముందుంటుందని వారు పేర్కొన్నారు.

# బైరెడ్డి శబరిని కలిసిన బీజేపీ కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి


ఎంపి బైరెడ్డి శబరిని కలిసిన కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరిని సోమవారం బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎంపి బైరెడ్డి శబరితో మాట్లాడుతూ డోన్ పట్టణంలో ఉన్నటువంటి రైల్వే గేట్లు పడటం వలన నిత్యం ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతుందని, కావున వెంటనే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని, అలాగే పట్టణ సమీపంలోని డోన్ రూరల్ పోలీసుస్టేషన్ వద్ద ఉన్న 44వ నెంబర్ జాతీయ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలలో అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాల నివారణ కొరకు అక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించే విధంగా కేంద్రం పెద్దలతో చర్చించాలని కోరారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో సిస్టర్ నివేదిత జన్మదినోత్సవం


సహోదరి సిస్టర్ నివేదిత చిత్రపటానికి పూలమాలవేస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో సిస్టర్ నివేదిత జన్మదినోత్సవంలో భాగంగా ఆమె చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏర్పాటు చేసిన పాఠశాలల గురించి వివరించారు. పాఠశాలల్లో సంస్కృతిని ఏవిధంగా పాటిస్తున్నామో ఒకసారి ఆలోచించాలన్నారు. మన సంస్కృతి పట్ల గౌరవం ఉండాలన్నారు


వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థులతో డాక్టర రామకృష్ణారెడ్డి

**వాలీబాల్ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ:**
రాయలసీమ ఇంటర్ కాలేజియేట్ వాలీబాల్ టోర్నమెంట్‌లో రామకృష్ణా విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ట్రోఫీలు సాధించినట్లు చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డిలు తెలిపారు. వాలీబాల్‌లో డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడం, పురుషుల చెస్‌లో 3వ స్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. చదరంగంలో మహిళల జట్టు మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. వీరికి ట్రోఫీలు అందజేశారు.

# తెదేపా సభ్యత్వంపై అవహగాన


సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పిస్తున్న కాశీంవలి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న పార్టీ సభ్యత్వంలో ప్రతి కార్యకర్త , నాయకుడు పాలుపంచుకుని రికార్డు స్థాయితో సభ్యత్వాలు నమోదు చేయ్యాలని నందవరం తెదేపా నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ కాశీంవలి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి ఆదేశాలతోమ సోమవారం నియోజకవర్గ పార్టీ కార్యలయంలో భూత్‌కమిటి సభ్యులకు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చేపడుతున్న పాలనకు ఆకర్షితులు అవుతున్న వారికి కూడా కొత్తగా సభ్యత్వం అందివ్వాలని తెలిపారు. పార్టీ సభ్యత్వం కోరేవారి కోసం సామాజిక మాధ్యమాల్లో కూడా సభ్యత్వం పొందవచ్చన్నారు. ఇందుకోసం మన చరవాణిలో ఎలా నమోదుకు పొందపరిచే అంశాలు ఆయన వివరించారు. మంచి చేసే ప్రభుత్వం వైపుకు ప్రజలు చేరువ అవుతున్నారని ఇదే మన పార్టీ సభ్యత్వాలకు కలిసొచ్చె అంశం అన్నారు. కావున ప్రతి ఒక్కరు వారి వారి బూతు పరిదిలో పార్టీ లో చేర్పులకు అనుగుణంగా సభ్యత్వాలు సేక రించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రామకృష్ణారెడ్డి, వీరేష్ నదికైరవాడి, డబ్బా ఈరన్న, సత్యరెడ్డి , రవిగౌడు, సోమన్న, గౌస్, సామేల్,సుదీర్, కిషోర్, బోటు వీరేష్,మిట్టసోమాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్టిపాడులో పల్లె నిద్ర కార్యక్రమం

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో ఎస్.ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువకులు , గ్రామ పెద్దలతో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంగా ఉండాలని ఎలాంటి గొడవలకు ఘర్షణలకు వెళ్లకుండా కులమతాలకు అతీతంగా కలిసి ఉండాలని సూచించారు. అలాగే గ్రామంలో బహిరంగ ప్రదేశాల్లో డ్రింక్ చేయడం తప్పు అని గ్రామంలోని కూలీల దగ్గర ప్రభుత్వ భవనాల దగ్గర డ్రింక్ చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని టూ వీలర్ కలిగిన ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలని బయటికి వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని త్రాగి బైకులు నడపడం చట్టరిత్యా నేరమని ఆయన సూచించారు. అలాగే గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని అలాగే సైబర్ క్రైంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మనకు తెలియకుండా మనకు తెలియని వ్యక్తుల ద్వార ఫోన్ వచ్చి ఒటిపి చెప్పడం కానీ పిన్ నెంబర్లు చెప్పమని అడిగితే ఒవ్వరూ చెప్పవద్దని అలాంటి ఫోన్‌కాల్స్ వస్తే సమీపంలోని పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. పొరపాటున అమౌంట్ కట్ అయితే 1903 నెంబరుకు ఫోన్ చేయాలని ఏ బ్యాంకు అకౌంటుకు జమ అయ్యిందో ఆ బ్యాంకును హోల్డ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే యువత ఆండ్రాయిడ్ ఫోన్‌లలో అనవసరమైన యాప్‌లను ఓపెన్ చేయవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ వెంకటేష్ , కానిస్టేబుల్ రాంబాబు, మల్లికార్జున, హోంగార్డు వలి, గ్రామ ప్రజలు యువకులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.ఐ వెంకటేష్

# ఒత్తిడిని జయించి విద్యలో రాణించాలి

**మహానంది, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి తను విద్యను అభ్యసించే సమయంలో ఒత్తిడిని అధికమిస్తే విద్యలో రాణించవచ్చని కళాశాల అసోసియేట్ డీన్, డాక్టర్ విజయలక్ష్మి, ప్రొపెసర్ డాక్టర్ రొక్కం కిషోర్ కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారం మహానంది వ్యవసాయ కళాశాలలో దీక్షారంబ్ 2024 కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు ఒత్తిడిని జయించే విధానంపై మార్గదర్శకం చేశారు. నంద్యాల శాంతిరామ్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ కిషోర్ కుమార్ పాల్గొని విద్యార్థులకు ఒత్తిడిని జయించే విధానంపై వివరించారు. ఏకాగ్రతను పెంచుకోవడంపై, ధ్యానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచుకోవడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫరిద, డాక్టర్ త్రివిక్రమా రెడ్డి, డాక్టర్ గురివిరెడ్డి, డాక్టర్ మాధవి, డాక్టర్ గీతా శిరీష, లక్ష్మినారాయణ రెడ్డి, రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50వేల టిడిపి సభ్యత్వ నమోదులే లక్ష్యం

- దీపావళికి ఉచిత గ్యాస్ ఇస్తాం
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలో తెలుగుదేశం పార్టీకి 50వేల సభ్యత్వాలను నమోదు చేయడమే మా లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వై.నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలనుసారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలను నమోదు చేయడమే లక్ష్యంగా ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగానే రాష్ట్రంలో దీపావళికి ఉచిత గ్యాస్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్యాపిలి మండలంలో అత్యధిక సభ్యత్వాలను నమోదు చేయించి నియోజకవర్గంలో మొదటి స్థానంలో ఉండేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని బోయవాండ్లపల్లె గ్రామ కొండల్లో సహజసిద్దంగా ఏర్పడిన వాల్మీకి గుహలను నవంబర్ 2వ తేదిన రాష్ట్ర మంత్రులు పర్యటిస్తారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ గొడవలను బజారుకీడుస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మోహన్‌యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, చిన్నపూదిళ్ళ రమేష్‌గౌడ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం | 29 అక్టోబరు 2024

## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన జిల్లా జడ్జి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం లోనిఉపకారాగారాన్ని సోమవారం జిల్లా అదనపు 5వ జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. ఉపకారాగారంలోని లీగల్ ఎయిడ్ సెల్ ద్వారా న్యాయ సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కారాగారంలోని నిందితులతో మాట్లాడారు. న్యాయ సేవ సంఘం ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చని ఆయన వారికి సూచించారు. ఉపకారాగారంలోని వసతులను ఉపకా రా గారాధికారి సెల్వంతు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తితో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో
## ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థికి బంగారు పతకం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థి విఘ్నేష్ బంగారు పతకం సాధించాడని స్కూల్ డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 24వ తేదిన, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న విఘ్నేష్ గ్రూపు విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వర రావు వైస్ ప్రిన్సిపల్ నిర్మలాదేవి, ఏవో రమణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐడీ సీఐలు ప్రసాద రావు, శ్రీధర్, శ్రీనివాసులు, గిరిబాబు అన్నారు. సోమవారం నగర సమీపంలోని అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల లో కర్నూలు సిఐడి డీఎస్పీ వహీద్‌బాషా ఆదేశాల మేరకు విద్యార్థినిలకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ సెల్‌ఫోన్లకు వచ్చే లింక్‌లను ఎట్టి పరిస్థితులను క్లిక్ చేయవద్దన్నారు. తెలియని నెంబర్లను లిఫ్ట్ చేయవద్దన్నారు. మీ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930కు వెంటనే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ శివకుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పన్నులు చెల్లించండి


సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** గ్రంథాలయ పన్నులను చెల్లించాలని బనగానపల్లె గ్రంథాలయ శాఖ అధికారి జలాల్ బషీర్ అహ్మద్ పంచాయితీ సెక్రెటరీల ను కోరారు. సోమవారంనాడు మండల ఆఫీసు కార్యాలయం నందు గ్రామ పంచాయితీ సెక్రెటరీల సమావేశంలో ఆయన పాల్గొని పది సంవత్సరాలుగా పేరుకుపోయిన గ్రంథాలయ పన్ను బకాయిలను వెంటనే విడుదల చేయించాలని తద్వారా గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎంపిడిఒ రమణ సంబంధిత పంచాయితీ సెక్రెటరీలు పన్నులు చెల్లించవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. మే నెలలో కట్టేలా చర్యలు తీసుకుంటా మన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. సోమవారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 141ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ శివశంకర్ పాల్గొన్నారు.

## మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక తహాశీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 5 దరఖాస్తులు వచ్చాయని, మొత్తం రెవిన్యూ విభాగానికి చెందినవి కాగా రీసర్వేలోజరిగిన తప్పులను, ఆన్లైన్


ప్రజలనుండి వినతులను స్వీకరిస్తున్న తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి

సమస్యల పరిష్కార కోసం రైతుల నుంచి దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ టి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ.రాణెమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలంటూ సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని, ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్‌చార్జీలు రూ.3వేలకుపెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిగ్రీ, ఇంజనీరింగ్, బి-ఫార్మాసి వంటి ఉన్నతమైన విద్యలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ దాదాపు 3,480కోట్లు ఉందన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు యువగళం పాదయాత్రలోభాగంగా, అధికారంవస్తే నెల రోజుల్లో రీయింబర్స్‌మెంట్ విడుదలచేస్తామని చెప్పిన విద్యాశాఖమంత్రి వాటి గురించి మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శిగోస్, నాయకులు శశిధర్, భరత్, సంజయ్, లోకేష్, ఉచ్చిరప్ప, రవితేజ, ఫరీద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## గోనెగండ్లలో బాలుర హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రభుత్వం బాలుర వసతి హాస్టల్ ను ఏర్పాటు చేయాలని గోనెగండ్ల మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు పవన్ తేజ, రంగస్వామి డిమాండ్ చేశారు.సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో కూలీలు బతుకు తెరువుకోసం వలసపోత ఉన్నరు. అయితే వారి పిల్లలు గ్రామాలలో ఉండేందుకు వీలు కాక పోవడం తో తల్లిదం డ్రులు వెంటనే వలసలు పోతున్నారు. దీంతో బడిలో హాజరుశాతం తగ్గిపోతుంది కావున అధికారులు స్పందించి హాస్టల్ ఏర్పాటు చేస్తే వలస వెళ్లేవారి పిల్లలు హాస్టల్ ఉండి విద్యాభ్యాసం చేస్తారని అన్నారు. అలాగే మండలంలోని చాల గ్రామాలకు బస్సు సౌకర్యం లేక పోవడం వల్ల పిల్లలు విద్యాభ్యాసం కుంటుపడుతుందని వారు ఆవే దన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాసులు, వినయ్, రియాజ్, కుమార్ పాల్గొన్నారు.


తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## రక్తదానంతో మరొకరికి పునర్జన్మ .. జిల్లా ఎస్పీ

**– వారోత్సవాల్లో భాగంగా రక్తదానం**


యువకుడికి సర్టిఫికేట్ అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** రక్తదానం ప్రాణ దానంతో సమానమని, మరొకరికి పునర్జన్మ లభించినట్లేనని నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు కుటుంబ సభ్యుల సంక్షేమం, వారికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి వైద్య బృందం డా. అరుణ, డా. ఉదయమోహన్, డా. సుధాకర్‌రెడ్డి, డా. గౌతమి, డా. ద్రాక్షయణిలు తమ సిబ్బందితో వైద్య సేవలు అందించారు. అలాగే రెడ్‌క్రాస్ సొసైటి బృందం దస్తగిరి, ఉస్మాన్ బాష, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, టెక్నిషియన్ మల్లిఖార్జున, ఇర్ఫాన్‌ల సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన వారికి రెడ్‌క్రాస్ సొసైటి తరుపున జిల్లా ఎస్పీ సర్టిఫికేట్లను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 167 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. అడిషనల్ఎస్పీయుగంధర్‌బాబు, ఎఆర్‌అధికారులు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

### ముగిసిన భూషణరావు
## మెమోరియల్ బాస్కెట్‌బాల్ పోటీలు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్:** నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన భూషణ రావు మెమోరియల్ బాస్కెట్ పోటీలు సోమవారం ముగిశాయి. మొత్తం 10జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. క్రీడాకారులకు మూడురోజుల పాటు వసతిని మాంటి స్సోరి విద్యాసంస్థల అధినేత, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ రాజశేఖర్ కల్పించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఇండస్ పాఠశాల సీఈవో విల్సన్, డీఎస్‌డీవో భూపతిరావు హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నీలి మారెడ్డి, దాదాబాష, సంయుక్త సారథ్యంలో పోటీలు విజయవంతంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణ, రజనికాంత్, శ్రీనివాసులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీల్లో పాల్గొనే రాయలసీమ యూనివర్సిటీ కబడ్డీ జట్టుకు సోమవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎన్‌టికె.నాయక్ మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ బోయ విజయ్ కుమార్‌నాయుడు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ కె.వి.శివకిషోర్, యూనివర్సిటీ కబడ్డీ జట్టు మేనేజర్ డాక్టర్ ముత్తయ్య పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న డిఎస్పీ రవికుమార్

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ పాల్గొని స్వయంగా రక్తదానంచేశారు. పలువురు సి.ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో డీఎస్పీ రవి కుమార్ మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతల సంరక్షణలో ఎందరో పోలీసులు ప్రాణత్యాగం చేయడం జరిగిందని తెలిపారు. రక్తదానం వల్ల ఆపదలో ఉన్న ఒకరి ప్రాణాన్ని కాపాడిన వారిమి అవుతామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన కళాశాల విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి రవికుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెస్లీ ,ఆళ్లగడ్డ టౌన్ సిఐ చిరంజీవి, కోయిలకుంట్ల సీఐ హనుమంత నాయక్, సిరివెళ్ల సిఐ వంశీధర్ ,ఎస్.ఐ.లు షేక్ నగీనా, జయప్ప , రమేష్ రెడ్డి, రమణయ్య, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు కూడా పాల్గొన్నారు.


రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న పట్టణ ఎస్సై షేక్ నగీన

## సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైన గోనెగండ్ల యువకుడు


సౌత్ జోన్ కబడ్డీ పోటీలుకు ఎంపికైన బడేసావలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన యువకుడు బడేసావలి సౌత్ జోన్ కబడ్డీపోటీలకు ఎంపికయ్యారు. దీంతో గోనెగండ్లలోని బడేసావలి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, స్నేహితులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. గత వారం రోజులుగా సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు వెళ్లే జట్టు ఎంపిక కోసం రాయలసీమా యూని వర్సిటీ యందు యూ నివర్సిటీ స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరచిన బడేసావలిని చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరుగుతున్న సౌత్తోజోన్ కబడ్డీ చాంపియన్స్ పోటీలకు నిర్వహకులు ఎంపిక చేశారు. ఈ పోటీలలో దక్షణ భారత దేశంలోని 115 యూనివర్సిటీల కబడ్డీ క్రీడాకారులు పాల్గొంటున్నారు. అయితే బడేసావలి ప్రస్తుతం కర్నూలులోని రాయలసీమా యూనివర్సిటీ పరిధిలోని శ్రీలక్ష్మి బీపీఈడీ ఎపీఈడీ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు.

## వైద్యుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం..

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి..**
**నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మధుసూదన్ రావు ప్రమాణ స్వీకారం..**


ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మధుసూదనరావు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మధుమణి సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మధుసూదనరావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు తో ప్రమాణ స్వీకారం చేయించారు. డాక్టర్ రవి కృష్ణ దేశంలో, రాష్ట్రంలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించి ఎంపీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీగా ఎన్నిక కావడం వైద్యులందరికి గర్వకారణం అన్నారు. డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి వైద్యురాలిగా, ఎంపీగా సహకారం అందజేస్తానని అన్నారు. దేశవ్యాప్తంగా వైద్యులపై పెరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న వైద్యుల రక్షణ చట్టాన్ని బలోపేతం చేయడానికి, కేంద్రస్థాయిలో వైద్యుల రక్షణ చట్టం తీసుకురావడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వివిధ సమస్యలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నంద్యాల వైద్యులు సేవాభావం కలిగి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన రానున్న సంవత్సరంలో నంద్యాల జిల్లాలో వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని కోరారు. గత సంవత్సరం డాక్టర్ వసుధ అధ్యక్షతన నంద్యాల ఐఎంఏ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం హర్షనీయమని అభినందించారు. గత సంవత్సరం అధ్యక్షురాలుగా ఉన్న డాక్టర్ వసుధ రాణి గత సంవత్సర కాలంగా చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల వైద్యులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎంపీ చేతుల మీదుగా డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ మధుసూదన రావు లను వైద్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, మహిళా వైద్య విభాగం నాయకులు నాగమణి, నర్మదా, కల్పన, అరుణకుమారి నంద్యాల వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కంబదహాల్‌లో రెవెన్యూ గ్రామసభ

**-గ్రామసభ ద్వారా రీ సర్వేలో దొర్లిన తప్పులను సరిచేసుకునే అవకాశం**
**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. - తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి**
**సి.బెలగల్ మేజర్ న్యూస్ :**


తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి

గత ప్రభుత్వ హయంలో జరిగిన రీసర్వేలో దొర్లిన తప్పులను సరిచేసుకునే వెసలుబాటు ప్రభుత్వం కలిపించిందని తహశీల్దార్ తెలిపారు. అందుకు మంగళవారం కంబదహాల్ గ్రామములో రెవిన్యూ అధికారుల సమక్షంలో భూయజమానులనుండి దరఖాస్తులను స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు.

## సభ్యత్వం చేసుకున్న కార్యకర్తకు అండగా టిడిపి పార్టీ



**పాములపాడు, మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ సభ్యత్వం చేసుకున్న ప్రతి కార్యకర్తకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉంటారని రుద్రవరం మైనార్టీ నాయకులు పన్నెగట్ల హుస్సేన్ భాష అన్నారు సోమవారం మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 100 లు కట్టి సభ్యత్వం తీసుకుంటే రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకూ ప్రమాద బీమా వర్తిస్తుంది. రూ.లక్ష కడితే పార్టీలో శాశ్వత సభ్యత్వం లభిస్తుంది. ప్రమాదవశాత్తూ చనిపోతే మట్టి ఖర్చుల కింద రూ. 10 వేలు తక్షణసాయం అందజేస్తారని. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం ఆర్థికసాయం అందిస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోఎస్ఎండి బషీర్ అహ్మద్, కాసిం వలి,సద్దాం హుస్సేన్, ఖాజా హుస్సేన్, విజయుడు, మురళీమోహన్, ఇమ్రాన్, ఫారుక్, చాకలి మద్దిలేటి లింగమూర్తి,అమానుల్లా, గోపాల్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగినటువంటి జిల్లా స్థాయి క్రీడలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని పాఠశాల హెచ్ఎం అన్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్-17 కోకో విభాగంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ రజిత, అండర్-14 కబడ్డి విభాగంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి రామ్మోహన్, 7వ తరగతి చదువుతున్న విద్యార్థి దినేష్ ఎన్నికకావడం జరిగిందన్నారు. ఎంతో పట్టుదలతో ఈ విజయాన్ని అందుకున్నటువంటి విద్యార్థులకు పాఠశాల నందు సోమవారం అభినందన సభ ఏర్పాటు చేసి, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడానికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ట్రైనర్ శివమ్మను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళీ, దివాకర్, అంజినప్పలు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

## రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి సోమవారం విశేష స్పందన లభించిందని ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. చాగలమర్రి మండలం నుంచి సుమారు 20 మంది యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. రక్తదానం చేయడం అనేది ఒక ప్రాణం నిలపడంతో సమానమన్నారు. అనంతరం రక్తదాతలకు సర్టిపికేట్లను అందజేశారు.



సర్టిపికేట్లను అందజేస్తున్న ఎస్ఐ రమేష్ రెడ్డి

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్‌లో ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, తదితర అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సిఎంఓ కార్యాలయం నుంచి నిరంతరం తనిఖీ చేస్తున్నారని ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కార మార్గం చూపాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులే ఎక్కువగా వస్తున్నాయన్నారు సంబంధిత తహశీల్దార్లతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 198మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. పలువురు జర్నలిస్టులు పాఠశాలలో 50శాతం రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.


ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

### పూర్వ విద్యార్థుల
## ఆర్థిక సహాయం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలం లోని చిన్న వంగలి గ్రామ ఉన్నత పాఠశాల 1985, 86వ సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయం అందజేసారు. వారి సహచర మిత్రులైనటువంటి గొడిగనూరు వెంకటేశ్వర్లకు అతని కుమార్తె వివాహ సందర్భంగా రూ 50 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. అలాగే మరో మిత్రుడైన పెద్ద వంగలి మహబూబ్ బాషా మరణానంతరం వారి కుటుంబానికి 25వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వెదురూరు నరసింహారెడ్డి, ఎర్రమల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామోత్సవం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలో శ్రీ సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా సోమవారం గ్రామోత్సవం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. చాగలమర్రి రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక చెన్నకేశవ ఆలయం నుండి వీరమోహన్ గురువు గారి కోలాట బృందం ఆధ్వర్యంలో చెక్కభజన,కోలాటాల మధ్య శ్రీ సత్యమ్మ విగ్రహ గ్రామోత్సవం పురవీధుల గుండా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

సూర్య
మంగళవారం | 29 అక్టోబర్ 2024

# క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయాలి

## – సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో చేయండి



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రుద్రవరం మండలంలో పారిశుధ్య చర్యలు ముమ్మరం చర్యలతో పాటు క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేసి డయేరియాను నియంత్రణలోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఎంపీడీఓ, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నైపుణ్య గణన తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా చేయడంలో ఎందుకు విఫలమవుతున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. రుద్రవరం మండలంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఖచ్చితమైన సురక్షిత నీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న నైపుణ్య గణన శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం పీజీఆర్‌ఎస్ హాల్‌లో ఏర్పాట్లు చేశామని ఇందుకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ, అన్ని మండలాల నుంచి ప్రతిభగల ఇద్దరు డిజిటల్ అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీన ప్రభుత్వ సెలవు దినం అయినందున 30వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకుని నవంబర్ 1వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన సీసీ రోడ్ల పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. చేపట్టిన నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ బృందాలతో తనిఖీలు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధిత ఈనెల 29వ తేదీన డ్రాఫ్ట్ రోల్ జాబితాను పబ్లిష్ చేయాలన్నారు. కలెక్టరేట్ ఏఓ రవికుమార్ అవినీతి నిర్మూలనపై అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు.

## ఇంగళదహాల్ ఉన్నత పాఠశాలను కాంప్లెక్స్‌గా కొనసాగించండి

**హొళగుంద, మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం ఇంగళదహాల్ ఉన్నత పాఠశాలను కాంప్లేక్స్‌గా కొనసాగించాలని ఎండిహళ్లి గ్రామ సర్పంచ్ సుధాకర్ అధికారులను డిమాండ్ చేశారు.దాదపు 1961 సంవత్సరంలో నిర్మించిన పాఠశాలలో ఇప్పటి వరకు ఎంతో మంది పాఠశాలలో చదువుకుని మంచి భవిష్యత్తులో ఉన్నరని చెప్పారు.పాఠశాలతో పాటు స్కూల్ గ్రవండ్,బాయ్స్ హాస్టల్ ఉనాన్యని,పక్క గ్రామాల పాఠశాలతో కలిపి ఉన్నత పాఠశాలను స్కూల్ కాంప్లేక్స్ ఏర్పాటు చేశారన్నారు. చరిత్ర కలిగిన పాఠశాలను కాంప్లేక్స్‌ను తీసివేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. వెంటనే విద్యాశాఖాధికారులు స్పందించి స్కూల్ కాంప్లేక్స్‌ను కొనసాగించాలని లేని ఎడల గ్రామాల ప్రజలు ఉరుకోరని సర్పంచ్ హెచ్చరించారు.

# వ్యక్తిత్వ వికాస గ్రంథం భగవద్గీత



ప్రవచిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత సమస్త మానవాళిని ఉద్ధరించే గ్రంధరాజమని, మానువుడు మాధవుడుగా తనను తాను సముద్ధరించుటకు ఉపకరించే గ్రంధమని తెలుగు పండితులు గరుడాద్రి వనజకుమారి అన్నారు. విద్యాప్రకాశానందగిరిస్వామి గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు గీతారత్న పురస్కార గ్రహీత డి.వి.రమణ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని గీతాప్రచార ధామంలో రమ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన భగవద్గీత సంపూర్ణ పారాయణ యజ్ఞం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు భగవద్గీతపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యవర్గ సభ్యులు సింహాద్రి రమేష్, ఇల్లూరి రమణ, జగన్నాథగుప్తా, మహాబలేష్, విష్ణుసహస్రనామ సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డితో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

## జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్




రక్తదానం చేస్తున్న ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి బ్లడ్‌బ్యాంక్ సహకారంతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉచిత మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్పీ ముఖ్యఅతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన చేయడం అంటే ప్రాణపాయ స్థిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనన్నారు. విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు బాబుప్రసాద్, శ్రీనివాసరావు, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్‌స్రవంతి, మెడికల్ ఆఫీసర్ శ్రీధర్, కిరణ్, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కు స్థలం అన్యాక్రాంతం

## – దురాక్రమణ కాకుండా కాపాడాలంటూ కాలనీవాసుల వినతి



అన్యాక్రాంతమైన పార్కు స్థలం



పార్కు స్థలాన్ని చూపిస్తున్న కాలనీ వాసులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు మున్సిపల్ పరిధిలోని రేణుకనగర్, రాధానగర్ కాలనీల్లో ఉన్న పార్కు స్థలం అన్యాక్రాంతం అయిందని, పార్కుస్థలం దురాక్రమణ కాకుండా సంరక్షించాలని కాలనీ వాసులు శ్రీరాములు, మల్లితోపాటు పలువురు కోరారు. సోమవారం అన్యాక్రాంతమైన పార్కు స్థలం వద్ద వారు మీడియాతో మాట్లాడుతూ కల్లూరు పరిధిలోని రేణుకనగర్, రాధానగర్‌లలో గతంలో సర్వేనెంబర్ 115, 116లలో ఎల్‌పీనెం: 453/56 అనే ఎల్‌పీ నెంబర్‌లో లేఅవుట్ వేశారని కాలనీవాసులు తెలిపారు. సంబంధిత లేఅవుట్‌లో కాలనీలో 42సెంట్ల స్థలాన్ని ఓపెన్ సైట్‌గా కేటాయించడం జరిగిందన్నారు. అయితే సైట్‌లో కొంతస్థలాన్ని కొందరు బిల్డర్లు అన్యాక్రాంతం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఓపెన్ సైట్‌ను కేవలం 32సెంట్లుగా చూపిస్తూ సంబంధిత సైట్లో గృహనిర్మాణాలను చేపట్టారని పేర్కొన్నారు. ఈ విషయంలో గత మున్సిపల్ కమిషనర్లకు స్పందనలో ఫిర్యాదు చేసినా ఏ మాత్రం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత స్థలాన్ని కంచె ఏ ర్పాటు చేసి పార్కుగా అభివృద్ధి చేయాలని వారు కోరారు.

# రెడ్‌క్రాస్ అభివృద్ధికి సహకరిస్తాం : ఎంపీ



ఎంపీ బైరెడ్డి శబరికి వినతిపత్రం అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో రెడ్‌క్రాస్, ఆయుష్ యోగా సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న నేత్రదాన అవగాహన సదస్సులకు ఏర్పాటు చేసే కమిటీలకు సహకరించాలని కోరుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి, రెడ్‌క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కో ఆర్డినేటర్ యోగ సేవా సమితి నిర్వాహకులు ఖండే ఆనంద్ ఆధ్వర్యంలో ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సేవా సమితి నేత్రదాన కమిటీ కన్వీనర్ తహశీల్దార్ పెసల జనార్ధన్‌శెట్టి, రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు ఉస్మాన్‌బాషా, మద్దిలేటి, యోగ సభ్యులు నాగరాజు, తిమ్మయ్య, ధనుంజయ, మధు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వసుమతి, సులోచన, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మనము చనిపోయిన తరువాత మన నేత్రాలు మట్టిలో కలిసిపోకుండా నేత్రదానం చేయడం ద్వారా ఇంకో ఇద్దరికి చూపును ప్రసాదించే అవకాశం ఉందని దీనిపై ప్రజల్లో జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గ కేంద్రాల్లో విస్తృత అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని దీనిని బాధ్యత వహిస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయుష్ యోగ సేవా సమితి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. రెడ్‌క్రాస్ వారికి వెహికల్ ఏర్పాటుకు కూడా నావంతుగా సహకరిస్తానని తెలిపారు. ఆనంద్ మాట్లాడుతూ ఇప్పటికే ఆయుష్ యోగా సేవా సమితి ఆధ్వర్యంలో అనునిత్యం ప్రజల ఆరోగ్య ంగా ఉచితంగా యోగ శిక్షణ ఇవ్వడంతో పాటుగా పలు ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 15మందికి నేత్రదానంపై అవగాహన కల్పించి 8మంది చేత నేత్ర సేకరణ చేయడం జరిగిందని 16మందికి చూపు ప్రసాదించేలా కృషి చేయడం జరిగిందన్నారు. దస్తగిరి మాట్లాడుతూ రెడ్‌క్రాస్, యోగా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన కార్యక్రమాలను ప్రతిపల్లెస్థాయికి తీసుకుని వెళ్లడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయులకు,
విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు
మరియు
సూర్యదినపత్రికకు 18వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
ఎస్.ఓ.ఎం.రాజ్యలక్ష్మి, కేజీబీవీ స్కూల్
పాములపాడు

సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయులకు,
విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు
మరియు
సూర్యదినపత్రికకు 18వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు.
ఏపీ మోడల్ స్కూల్
అండ్ కాలేజ్ ఉపాధ్యాయులు
పాములపాడు.